క్లుప్తంగా

ఉత్తర్వుల కాపీ అందజేత



అర్చకుడు సత్యనారాయణకు ఉత్తర్వుల కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే చందర్

జ్యోతినగర్: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ధూప, దీప నైవేద్య పథకంలో పలు ఆలయాలను చేర్చుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. బుధవారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్‌లోని శివ పంచాయతీ దేవాలయం ధూప, దీప, నైవేద్య పథకానికి ఎంపికకాగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అర్చకులు రుద్రభట్ల సత్యనారాయణ, కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణికి ఉత్తర్వుల కాపీని అందజేశారు. సహకరించిన ఎమ్మెల్యే చందర్‌కు కార్పొరేటర్ కృష్ణవేణికి, కోదండ రామాలయం ఎండోమెంట్ అధికారి శంకరయ్య అర్చకులు సత్యనారాయణ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభించాలని వినతి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ 24వ డివిజన్ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ నుంచి ఎన్టీపీసీ పీటీఎస్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ కొలిపాక సుజాత బుధవారం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 800 మీటర్ల రోడ్డుకు రూ.1.63 కోట్లతో రెండు వరుసల రోడ్డుతో పాటు రెండు సర్వీస్ రోడ్లు నిర్మించేందుకు గత సెప్టెంబర్‌లో టెండర్ పూర్తయిందన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శంకుస్థాపన చేశారని, పనులు ఇంకా ఎందుకు ప్రారంభించడం లేదన్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు ప్రారంభం కావడం లేదని, నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజలింగు, పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా మహేశ్

సుల్తానాబాద్ : టీడబ్ల్యూజేఎఫ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా పల్లా మహేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా దాసోహం గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నూక రాందాసు, జాయింట్ సెక్రటరీగా కాపర బోయిన బాలరాజు, బొల్లి సత్యం, చొప్పరి సుమన్, బుర్ర ఓంకార్ గౌడ్, కోశాధికారిగా పిట్టల పరమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా సుంక శ్రీధర్, ఈసీ మెంబర్స్‌గా దొడ్ల దేవేందర్, ఆడెపు సదానందం, సంతోష్, బత్తుల చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుల్తానాబాద్ మండలం కమిటీని స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బోయిని వినోద్, రాజు, సముద్రాల రమేశ్, దేవేందర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్‌కు నివాళి

మంథని: ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనలో సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంథనిలోని రాజగృహాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్రం సాధించుకున్నాక ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. మంథనిలో అమరవీరుల స్థూపం కోసం భూమిపూజ చేయనున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణగౌడ్, తదితరులున్నారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్: జయశంకర్ సార్ వర్ధంతిని మండలంలో నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జయశంకర్ విగ్రహానికి ఎంపీపీ సంపత్ యాదవ్, జెడ్పీటీసీ తిరుపతి రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. తహసీల్దార్ అనుపమ రావు, ఎంపీడీవో రామ్మోహనా చారి, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, ఆర్ఐలు శైలి, ఉద య శ్రీ, సీఈవో కోలేటి శ్రీనివాస్, రైతు సమితి మండల కన్వీనర్ దేవయ్య పాల్గొన్నారు.

రూ.లక్ష సాయానికి 792 దరఖాస్తులు

జూలపల్లి: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లోని కుల వృత్తులకు అందించే రూ. లక్ష సాయానికి 792 దరఖాస్తులు వచ్చాయి. గతంలో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారివి ఇప్పటికే పెండింగులో ఉన్నాయి. 15 కులాలకు రూ.లక్ష సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పూర్తిస్థాయిలో అందరికీ సాయం అందుతుందా లేదా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఘనంగా యోగా దినోత్సవం



మంథని కోర్టు కాంప్లెక్స్‌లో యోగా చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి, న్యాయవాదులు



చిన్నారుల ప్రదర్శన



యోగా చేస్తున్న రైల్వే ఉద్యోగులు

మంథని/గోదావరి ఖని టౌన్/పెద్దపల్లి రూరల్ /గోదావరి ఖని/ రామగుండం/ యైటింక్లయిన్ కాలనీ/ జూలపల్లి/ ధర్మారం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రాలు, గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. యోగాసనాలు వేయించి యోగాతో కలిగే లాభాలను వివరించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో నిర్వహించగా ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అధికారులు, తదతరులు పాల్గొన్నారు.



యోగా చేస్తున్న విద్యార్థులు



పీజీ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న విదార్థులు



బీజేపీ నాయకురాలు లావణ్య, సభ్యులు

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



ర్యాలీలో పాల్గొన్న జేఎన్‌టీయూ కళాశాల విద్యార్థులు

కమాన్‌పూర్ (మంథని): మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని పన్నూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతోంది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు. గ్రామస్తులకు ప్లాస్టిక్ వినియోగం వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజబాపు, కో ఆర్డినేటర్ కావ్య, ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనుకులలో గడప గడపకూ కాంగ్రెస్

సుల్తానాబాద్‌రూరల్ : సుల్తానాబాద్ మండలం కనుకుల అనుబంధ గ్రామమైన మారుతీనగర్‌లో బుధవారం గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణ రావు ఇంటింటికీ తిరుగుతూ ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామనన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26 నుంచి జూలపల్లిలో..

జూలపల్లి: ఈ నెల 26 నుంచి మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గడపగడపకూ బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా మన ఊరు–మన ఉష నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య తెలిపారు. మండలకేంద్రంలో బుధవారం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలిసి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష, పార్టీ నాయకుడు దాసరి హన్మయ్య ప్రతి గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు మల్లారపు మల్లేశం, మోదుంపెల్లి స్వామి, అఖిలేశ్ యాదవ్ తదితరులున్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన

జూలపల్లి: ప్రభుత్వ కాలేజీలో అర్హులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, లెక్చరర్లు వెంకటేశ్, మహేందర్, పవన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు పది పాసైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. సురేశ్ కుమార్, రమేశ్, వనిత, విజయేందర్, పుష్పలత, రాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఓదెల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పొత్కపల్లి ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఓదెల మండలం కొలనూర్‌లో డీఎమ్మార్ ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ రెండు మండలాల క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మొదట జీలకుంట , మంగపేట్ గ్రామాల మధ్య పోటీ జరగగా మంగపేట్ క్రీడాకారులు గెలుపొందారు. పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ సామ మణెమ్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బండారి ఐలయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గట్టు సతీశ్ సతీశ్ తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ పార్టీ నాయకులు ముక్కెర శ్రీనివాస్, వాసుదేవరావు, కుమారస్వామి, విజయ్, శ్రీనివాస్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాల చెల్లించాలని చేస్తున్న సమ్మెకు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష బుధవారం మద్దతు తెలిపారు. వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను పరిష్కారిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మొక్కులు చెల్లిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ



ప్రత్యేక పూజలు చేస్తున్న మండలాధ్యక్షురాలు రమాదేవి



రామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు



అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మంథని/ ధర్మారం/ యైటింక్లయిన్‌కాలనీ/ జ్యోతినగర్/ కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల్లో ఆధ్యాత్మిక దినోత్సవంలో ఆలయాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో హోమాలు, అర్చనలు, అభిషేకాలు, మహిళలు కుంకుమ పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆలయాల అభివృద్ధిపై పలువురు వివరించారు.

శంకుస్థాపన




సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: గాంధీజీ ఆశయాల సాధనకు సీఎం కేసీఆర్ కృషిచేస్తూ దేశానికే రోల్ మోడల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని గంగారంలో సీసీరోడ్లు, పెద్దంపేట యాదవ కమ్యూనిటీ హాల్, లక్ష్మీంపురం అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, పీఏసీఎస్ చైర్మన్ రాంచద్రారెడ్డి, సర్పంచులు మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, ఓదెల రవి, ఎంపీటీసీ మానస, రైతుసమితి మండల కన్వీనర్ దేవయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజ కొమురయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి లయన్స్‌క్లబ్ పేదలకు స్వచ్ఛంద సేవలందించడంలో ముందు వరుసలో ఉండడం అభినందనీయమని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పన్నపేటలో మంగళవారం రాత్రి 26వ ప్రతిష్ఠాపనోత్సవం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా సాదుల వెంకటేశ్వర్లు, సెక్రటరీగా వేల్పుల రమేశ్, కోశాధికారిగా రాంచంద్రారెడ్డి ఎన్నిక కాగా వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు సింహారాజు, వెంకటేశ్వర్‌రావు, విజయ, శ్రీనివాసరావు, రాజ్‌గోపాల్ తదితరులున్నారు.

మైక్‌సెట్ అందజేత



జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో వారం రోజుల కింద పెద్దమ్మ తల్లిబోనాలు జరగగా బుధవారం తిరుగుబోనం కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన బీజేపీ నాయకుడు ఎగోళపు సదయ్య గౌడ్ మొక్కులు చెల్లించి ఆలయానికి మైక్ సెట్ అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ పెద్దలు సాగంటి రవి, ఈర్ల పోచయ్య, రాజయ్య, చొప్పరి రాజేశం, పిడుగు సంపత్, సాగంటి మహేందర్, చీకట్ల సతీశ్, బీజేపీ నాయకులు పొన్నం వెంకటేశ్, ఎర్రం సంతోష్, బండారి శ్రీకాంత్, నాగరాజు, చల్ల గోపాల్ పాల్గొన్నారు.

సన్మానం

గోదావరిఖని: ఈనెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ సర్వేజీఎం గోవర్ధన్ రెడ్డిని బుధవారం ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్‌వద్ద నిత్యం ప్రమాదాలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని కమాన్ వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో అధికలోడ్‌తో వెళ్లే వాహనాల రాకపోకలతో తారురోడ్డు ఎత్తువంపులుగా మారి ప్రమాదాలకు కారణమవుతోంది. బుధవారం హైదారాబాద్‌కు చెందిన గోవిందరావు పెద్దపల్లిలోని బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్తుండగా కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముత్యాల శంకర్ అనే కానిస్టేబుల్ వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. నిత్యం వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

పెద్దమ్మ తల్లి బోనాలు



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు



బోనాలు సమర్పిస్తున్న భక్తులు

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఎల్కలపల్లిలో

ఫెర్టిలైజర్‌సిటీ పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సారయ్య, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీరప్ప ఆలయంలో వివేక్ పూజలు

ధర్మారం: పెద్దపల్లి మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ బుధవారం మండలంలోని రామయ్యపల్లిలో బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో పట్నాలు వేశారు. ఈ సందర్భంగా వివేక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ, నాయకులు మాజీ సర్పంచ్ గుర్రం తిరుపతి, పంజాల శ్రీనివాస్, పానవేని స్వామి, ఎల్లాల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని ఎర్రగుంటపల్లికి చెందిన దామరపెల్లి మహేశ్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ వివేక్ పరామర్శించారు. ఖిలావనపర్తికి చెందిన కుందేళ్ల చందు మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కొత్త నర్సింహులు, బీజేపీ దళితమోర్చా మండల అధ్యక్షుడు దేవి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



వివేక్‌ను సన్మానిస్తున్న యాదవులు

కౌన్సిల్ ఆమోదించిన పనులకు టెండర్లు పిలవండి

- మున్సిపల్ కమిషనర్‌కు కార్పొరేటర్ల ఫోరం వినతి

కోల్‌సిటీ: గతంలో కౌన్సిల్ ఆమోదించిన పనులు, అంచనాలు తయారు చేసి సిద్ధంగా ఉన్న పనులకు వెంటనే టెండర్లు పిలవాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనందున అన్ని డివిజన్లలో మురుగు కాలువల్లోని సిల్ట్‌ను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. కౌన్సిల్ సమావేశాలకు సింగరేణి, ఎన్టీపీసీ, జెన్కో, ట్రాన్స్కో, ఆర్ఎఫ్‌సీఎల్, హెచ్‌కేఆర్ తదితర సంస్థల ఉన్నతాధికారులు హాజరయ్యేలా చూడాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఫోరం అధ్యక్షుడు కన్నూరి సతీశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దాతు శ్రీనివాస్, ముఖ్య సలహాదారు సాగంటి శంకర్, ఉపాధ్యక్షుడు మేకల సదానందం, కార్యదర్శులు, నాయకులు ఐత శివకుమార్, గమ్ముక్కల తిరుపతి, గణేశ్, వేగొళపు శ్రీనివాస్ గౌడ్, మీర్జా సలీం బేగ్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

సుల్తానాబాద్ : రైస్ మిల్స్ అభివృద్ధి సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి అన్నారు. పట్టణంలోని పూసాలలో రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో బుధవారం రాత్రి మండల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ధాన్యంతో పాటు సీజన్లలో కమిషన్ అందించాలన్నారు. పరిశ్రమలను కాపాడుకునేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైస్‌మిల్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఎరవెల్లి పురుషోత్తం రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సముద్రాల ధర్మేందర్ ఉపాధ్యక్షులుగా ఇనుగాల అనంతరెడ్డి, గోపాల్ రెడ్డి, ఆనందరావు, సంతోష్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎడవెల్లి జయపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎర్రబెల్లి లక్ష్మణరావు, కొమురవెల్లి రాజేశ్, ఆడెపు ,పాండు రామారావు, కోశాధికారిగా పల్లా సంతోష్ కుమార్, ప్రచార కార్యదర్శిగా కొమురవెల్లి శ్రీకాంత్, ముఖ్య సలహాదారులుగా శంకర్ రెడ్డి, మినుపాల ప్రకాశ్ రావు, రంగారెడ్డి, రాములు సభ్యులుగా శరత్, లక్ష్మణ్, రవి తో పాటు పలువురు పాల్గొన్నారు.



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న ప్రతినిధులు, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

పెద్దపల్లిరూరల్: ప్రధాని మోదీ పాలననే ప్రజలంతా మళ్లీ కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని 53వ బూత్‌లో శ్రీ సీతారామస్వామి ఆలయంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. మోదీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు పిట్ట వినయ్, నాయకులు అనిల్, రవితేజ, కట్కూరి సత్యనారాయణరెడ్డి, ప్రమోద్ రావు, మనోహర్, రాజవీరు, తిరుపతి, భూమయ్య, శ్రీధర్, భాస్కర్, శ్రీకాంత్, మహేశ్, శేఖర్, తదితరులున్నారు.

ఏబీవీపీ నాయకుల అరెస్టు

ఎలిగేడు: మంత్రి కేటీఆర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా మండలంలోని ఏబీవీపీ నాయకులను జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. దూళికట్ట గ్రామ నివాసి ఏబీవీపీ జిల్లా స్టూడెంట్ ఫర్ సేవా కన్వీనర్ సందేనవేని ఉమేశ్, సుల్తానాబాద్ పట్టణ ఉపాధ్యక్షుడు అమరగోని శ్రీనివాస్ గౌడ్‌ను అదుపులోకి తీసుకుని వదిలిపెట్టారు.

చెట్లపొదలు తొలగింపు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పెద్దచెరువు కట్టపై చెట్ల పొదలను తొలగించేందుకు బుధవారం పనులు ప్రారంభించారు. కొన్నేళ్ల చెరువు కట్టపై చెట్లు ఏపుగా పెరగడంతో జేసీబీతో చెట్ల పొదలను తొలగిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచులు నీలం సరిత, తాటికొండ శంకర్, ఎంపీవో శేషయ్య సూరి, ఉప సర్పంచులు సాగర్, సతీశ్, నాయకులు గడుప కృష్ణమూర్తి, పిల్లి శేఖర్, పిడుగు భీమలింగు, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాం యూనిఫాంలను పంపిణీ చేశారు. జోన్ల వారీగా సుమారు 500 మంది కార్మికులకు యూనిఫాంను అందజేశారు. మగవారికి రెండు జతల యూనిఫాంతోపాటు రెండు టవల్స్, మహిళా కార్మికురాళ్లకు రెండు చీరెలు, రెండు టవల్లను అందజేశారు.

నియామకం

ధర్మారం: సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా తిరుపతినాయక్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ తెలిపారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు.